శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కావలికి చెందిన మెడిసిన్ విద్యార్థి లోకేష్ ఆత్మహత్య



**కావలి జూన్26 ప్రభాతవార్త** కావలి పట్టణం పుచ్చపల్లివారివీధికి చెందిన ఎంబిబియస్ 3వ సంవత్సరం చదువుతున్న దిండకుర్తి లోకేష్ (22), ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నూలు విశ్వభారతి మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతున్న లోకేష్ తనగదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కావలిలోని తల్లిదండ్రులు, బంధువుల రోదనలు వర్ణణాతీతంగా మారాయి. మృతదేహాన్ని సోమవారం రాత్రి కావలికి తీసుకువచ్చారు. పుచ్చలపల్లివారి వీధిలో టైలరింగ్ చేస్తున్న బ్రహ్మానందరావు-రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు లోకేష్ ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నిత్యం టైలరింగ్‌చేసి కష్టపడిన సొమ్ముతో కుమారుడు లోకేష్ మెడిసిన్ చదివిస్తున్నారు. 3వ సంవత్సరం చదువుతున్న లోకేష్ ఉన్నపళంగా ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రుల ఆశలు అడియాశలయ్యాయి. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## డ్రగ్స్ నిషేధిత జిల్లాగా తీర్చిదిద్దుదాం



**నెల్లూరు క్రైమ్, జూన్ 26, ప్రభాతవార్త** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డీజీపీ ఆదేశాల మేరకు నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫెరెన్స్ హాల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు పోలీసుఅధికారులు, సిబ్బంది విద్యార్థులతో కలిసి జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు స్నేహాలతో సరదాగా ప్రారంభించిన మాదక ద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని అందువల్ల ఎవరు కూడా మాదకదద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దని సూచించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. డ్రగ్స్ పెడలర్స్, ట్రాన్స్‌ఫోర్టర్స్, సప్లయర్స్, వినియోగదారులపై పూర్తి నిఘా ఉంచామని, అక్రమంగా మాదకద్రవ్యాలు అక్రమ రవాణా, విక్రయిస్తే క్రిమినల్ కేసులు, కఠిన చర్యలు తీసుకుంటామని, ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారు జీవన శైలి మరచిపోయి నిర్వర్తించాల్సిన బాధ్యతలను మరిచిపోతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీలు, జంక్షన్‌లలో ఫ్లెక్స్ బోర్డ్సు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మత్తు ప్రభావంతో ఆలోచనా శక్తి నశించి యువత నేరాల బాట పడుతున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తమ భవిష్యత్తుకుమంచి బాటలు వేసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందాని కోట్లు గడిద్దామని ఎవరైనా భ్రమపడి అమాయక యువకులు, విద్యార్థులను ప్రలోభపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాలేజీలకు వెళ్తున్న విద్యార్థులపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని, వారు ఏం చేస్తున్నారు, ఎలాంటి ప్రవర్తనలో ఉన్నారో తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం యొక్క సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100, 112కు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ర్యాలీ అనంతరం ఆర్టీసీ వద్ద మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడు దుష్ప్రలితాలు గురించి, అక్రమ రవాణాను అరికట్టడం పట్ల పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), ఎస్‌ఈబీ ఈఎస్, ఏఈఎస్, టౌన్, రూరల్, ట్రాఫిక్, ఏఆర్ డీఎస్పీ, సీఐ, ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సఖి వన్‌స్టాప్‌లో మహిళా కమీషన్ సభ్యురాలు



**నెల్లూరు క్రైమ్, జూన్ 26, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు గజ్జల వెంకటలక్ష్మి సోమవారం నాడు నగరంలోని సఖి వన్ స్టాప్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు వాటి సమస్యల పరిష్కారానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఖి వన్ స్టాప్‌లో తమ సమస్యల పరిష్కారానికై వచ్చిన మహిళలతో స్వయంగా మాట్లాడి వారికి న్యాయం చేసే విధంగా పోలీసు స్టేషన్ డీఎస్పీతో చర్చించారు. ముఖ్యంగా కళాశాలలో మహిళా కార్యాలయాల్లో మహిళపై జరుగుతున్న దారుణాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని అన్ని కళాశాలలో, విద్యాలయాల్లో కూడా రానున్న రోజుల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సభ్యురాలు, దిశా వెల్ఫేర్ ప్రొటెక్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో చెడు మార్గంలో యువత



**ముత్తుకూరు, జూన్26, ప్రభాతవార్త** సెబ్ ఎస్పీ హిమవతి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగేలా తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ప్రధానంగా యువత చెడు మార్గంలో తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నారని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పిడతపోలురు పంచాయతీలో గల పలు విద్యాసంస్థలలో మాదకద్రవ్యాల ప్రమాదంపై మరియు గుడ్ టచ్ లేక బ్యాడ్‌టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించి వాల్లచేత ఇలాంటి తప్పులు చేయమని చేసినవారిని క్షమించమని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వినియోగంలో కలిగే దుష్ఫలితాలను వివరించారు. మాదకద్రవ్యాలు కలిగిఉన్న రవాణా, అమ్మిన, కొనిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసకుంటామని, అలాంటి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14500కు సమాచారం ఇవ్వగలరని తెలిపారు. ఈ విషయంపై విద్యార్థులు అవగాహన ద్వారా యువతలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల బారిన పడి నష్టపోయిన ఉదంతాలను గుణాంకాలతో వివరించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి సంస్కారవంతులుగా ఎదిగిఉన్నతస్థితికి వచ్చి తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల్లో లెక్చరర్లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేకబస్‌ను ఏర్పాటుచేయండి



**వరికుంటపాడు, జూన్26, ప్రభాతవార్త:** వరికుంటపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు జడదేవి ఉన్నతపాఠశాలకు చుట్టుప్రక్కల గ్రామాలైన కామ్‌చెరువు, గువ్వాడి తూర్పు బోయమడుగుల, అలివేలుమంగాపురం, తూర్పుచెన్నంపల్లి గ్రామాలనుండి షుమారు 100మందికిపైగ విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారు. అయితే గతంలో విద్యార్థులకోసం స్టూడెంట్‌స్పెషల్ సర్వీసు వచ్చేదని కాని ఇపుడు ఆబస్ సర్వీసు నిలిపివేయడంతో మరోబస్‌కోసం సాయంత్రం ఆరుగంటలవరకు రోడ్లపై నిలిచివుండాల్సిన పరిస్తితి ఏర్పడింది. 4గంటలనుండి రోడ్‌పై విద్యార్థినిలు నిలబడడం ప్రభాతవార్త క్లిక్ మనిపించింది. వరికుంటపాడు ఉన్నతపాఠశాల హైవేకి ఆనుకొని వుండడంతో విద్యార్థులు బస్‌కోసం వేచివుండే సమయంలో అటుఇటు తిరుగుతుండడం ఎపుడు ఏప్రమాదం చోటుచేసుకుంటుందోనని తల్ల, దండ్రులతో పాటు ఉపాద్యాయులుకుడా ఆందోళన చెందుతున్నారు. కావున జిల్లా అదికారులు ఆర్.టి.సి అదికారులు స్పందించి ఎదావిదిగ స్టూడెంట్స్ స్పెషల్‌బస్ నడపాలని విద్యార్థులు కోరుచున్నారు.

## అమ్మఒడిపై తల్లితండ్రులతో సమావేశం

**సిద్ధవరం(రాపూరు), జూన్26 ప్రభాతవార్త** అమ్మవడి కార్యక్రమంపై సోమవారం మండలంలోని సిద్ధవరం మెయిన్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలోఅవగాహానా కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లితండ్రులకు పాఠశాల ప్రధానోపాద్యాయిని ఎస్‌డి షకీలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 28వ తేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంబిస్తున్న సందర్భంగాగ్రామ సచివాలయ వాలంటీర్ల ద్వారా అమ్మవడి పథకానికి దరఖాస్తూ చేసుకోన్న విధివిధానాలను మరో సారి పరిశీలనచేసుకోని పోరపాట్లు ఎవైనా వుంటే వాటిని సరిచేయించుకోవాలని కోరారు. విద్యాసంవత్సరం ప్రారంభం రోజునేవిద్యార్థులకు జగనన్న కిట్లను సరఫరా చేసి వున్నారని, యూనిఫామ్ కూడా సరఫరా చేసి వున్నామని 28వ తేదిపాఠశాలకు వచ్చే సమయంలో తప్పని సరిగా ఆ యూనిఫామ్ కుట్టించుకోని యూనిఫామ్ ధరించి రావాలన్నారు. తల్లితండ్రులు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు పంపడంతో పాటు గ్రామంలో బడి బయట వున్న పిల్లలనుగుర్తించి వారిని పాఠశాలలో చేర్పించేందకు కృషి చేయాలని కోరారు. తమ పాఠశాలలో విద్యార్థులకు మంచి నాణ్యతాప్రమాణాలతో ఆంగ్ల బోధన జరుగుతుందని గ్రామస్తులు ఈ విషయాన్ని పరిశీలించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యగణనీయంగా పేరిగేందుకు సహకరించాలని కోరారు. విద్యార్థుల తల్లితండ్రులతో పాటు, సహ ఉపాధ్యాయుడుషేక్ యం. గౌస్ మోద్దీన్ తదితరులున్నారు.

## మాదకద్రవ్యాల నిషేదంపై ఎన్‌సిసి ర్యాలీ



**సంగం జూన్ 26 ప్రభాతవార్త** సంగం మండలంలో మాదకద్రవ్యాల నిషేదంపై ఎన్‌సిసి ఆద్వర్యంలో జెడ్పి హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెడ్‌మాష్టార్ బుజ్జయ్య, ఎన్‌సిసి ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, పెంచల హరి మాదక ద్రవ్యాల గురించి అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వల్ల యువత నిర్వీర్యమై పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో పట్టణాలలో ఉన్న ఈ విష సంస్కృతి మెల్లమెల్లగా పల్లెలోకి కూడా వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## అరుణాచలంకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**నెల్లూరు, జూన్26 ప్రభాతవార్త-విద్య** వచ్చేనెల 2వ తేదీ నుండి నెల్లూరు నగర ప్రధానబస్టాండునుండి అరుణాచలంకు ప్రత్యేక సూపర్‌లగ్జరీ బసు ్సలను నడుపనున్నామని నెల్లూరు 1డిపో మేనేజర్ మెరళీకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేవలం 1200 ధరకే అరుణాచంలకు ప్రయాణీకులు వారి ప్రయాణాన్ని చేయవచ్చున్నారు. అలాగే నెల్లూరు నుండి హెదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ, వంటి సుదూర ప్రాంతాలను తమ సంస్థలోప్రయాణించే వారిని ప్రత్సోహించటం కోసం అప్, డౌన్ టికెట్స్‌ను ఒకే సారి ఆల్‌లైన్‌లో బుక్స్‌చేసుకున్న వారికి బస్సుచార్జీల్లో అప్‌లో 10శాతం, తిరుగుప్రయాణ టిక్కెట్‌లో 10శాతం రాయితీ ఇవనున్నామని పేర్కొన్నారు. అల్‌లైన్ రిజర్వషన్ ఉన్న అన్నీ బస్సులకు ఈ రాయితీ వర్తిసు ందని స్పష్టంచేశారు.

# ఏమీ కొనలేం.. ఏమీ తినలేం

**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రధానంగా కూరలకు అవసరమైన టమోటా ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయో తప్ప తగ్గుముఖం పట్టిన దాఖలాలు లేవు. ఫలితంగాసామాన్యుడి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏ కూర చేసుకోవాలన్న టమోటా తప్పనిసరి కావడంతో సామాన్యుడి పరిస్థితి గందరగోళంగా మారింది. ఇటీవల కాలం వరకు కేజీ టమోటా రూ.10 కాగా ప్రస్తుతం ఆ ధర రూ.60కి చేరుకుంది. కనీసం పచ్చడి చేసుకొందామన్న పచ్చిమిర్చి ఘాటు నషానానికి చేరుకోవడంతో పచ్చడి చేసుకుందామన్న కన్నీళ్లు తెప్పిస్తున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇటీవల కేజీ 10 నుంచి 20 రూపాయలకు దొరికి మిర్చి 50 రూపాయలు నుంచి రూ.120 చేరుకొంది. ఇలాగ అయితే పేదవాడు ఎలా బతకాలో, పైన ఎండలు గుండెలు మండే విధంగా మారిపోయాయి. కనీసం మజ్జిగ పానీయం తాగాలన్న అది కూడా రూ.10 చేరుకొంది. ఇలా ఒక్కటి ఏమీటి ఎండలు కన్న వేగంగా వివిద రకాల ధరలు ఆకాశానికి అంటుకొన్నాయి. ముఖ్యంగా బీన్స్ ధర వింటునే గుండె గుబేల్ అంటుంది. ఇటీవల కాలం వరకు రూ.20 నుంచి రూ.30 పలికి బీన్స్ ధర ప్రస్తుతం రూ.70 నుంచి రూ.90 చేరుకుంది. వంకాయలు, ధర ప్రస్తుతం రూ.20 నుంచి రూ.80 చేరుకుంది. క్యారెట్, ధర ప్రస్తుతం రూ.30 నుంచి రూ.90 చేరుకుంది. కనీసం టమోటా కూడా పేదలకు అందని విధంగా రోజురోజుకు ధరలు మారిపోతూనే ఉన్నాయి. చికిన్ ధరలు సైతం సామాన్యుడికి అందుబాటు లేకుండా ఉన్నాయి. గత నెల రోజులుగా కేజీ చికెన్ ధర రూ.240 నుంచి 350 వరకు ఉండడం గమనార్హం. ఒకవైపు ఎండలు మరో వైపు ధరలు సామాన్యుడికి కంఠగింపుగా మారాయి.



# గృహ నిర్మాణాలను ఈ వారంలో ప్రారంభించాలి





**నెల్లూరు కార్పొరేషన్, జూన్26, ప్రభాతవార్త** నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద జిల్లాలో మంజూరైన గృహాల్లో వివిధ కారణాలతో ఇంకా మొదలుకాని గృహనిర్మాణాలను ఈ వారంలో మొదలుపెట్టాలని అనుకున్న లక్ష్యం మేరకు క్షేత్రస్థాయిలో పనులు జరగాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి ఎంపీడీఓలు, హౌసింగ్ డిఇలు, ఏఈలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలనం, సంబంధిత అధికారులు అలసత్వం వీడి కృషి చేయాలన్నారు. ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి సచివాలయాల వారీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల స్థాయిలో సమీక్ష నిర్వహించారు. అదేవిధం గా స్టేజ్ కన్వర్షన్, రుణాల మంజూరు, సిమెంట్, ఇసుక లభ్యత ఉండేలా చూడటం, సొంతంగా ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన పూర్తయ్యేందుకు సూచనలు చేయడం వంటి విషయాలపై ఎ.ఇ లు శ్రద్ధవహించాలన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలతో ప్రతివారం 25శాతానికి తప్పకుండా పురోగతి ఉండాలన్నారు. అందుకు తగ్గట్టుగా ముందస్తు ప్రణాళిక రచించుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ ఇంచార్జి పిడి నాగరాజు, డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, డ్వామా పిడి వెంకట్రావు, జడ్పీ సీఈవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యతతో నాడునేడు పెండింగ్ పనులను పూర్తిచేయాలి

జిల్లాలో మనబడి, నాడునేడు రెండోవిడత పెండింగ్ పనులను నాణ్యతతో ఈ వారం చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచిజిల్లా కలెక్టర్ హరినారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నాడునేడు పనులు వారాంతపు ప్రగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ నాడునేడు రెండోవిడత ఎంపికైన పాఠశాలల్లో ప్రధానంగా మరుగుదొడ్లు, వంటగదులు, అదనపు తరగతి గదులు, మేజర్, మైనర్ రిపేర్లు నాణ్యతతో ఈ వారం చివరికల్లా పూర్తిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జగనన్న గోరుముద్దలు మెనూను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పౌ ష్టికాహారంపై అవగాహన కల్పించి విద్యార్థులందరూ పాఠశాలల్లోనే భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, అర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రంగవరప్రసాద్, ఇటిడిఎ రాణిమందా, ఐసిడిఎస్ పిడిసౌజన్య, ఏఈడబ్ల్యూఐడిసి ఈఈ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ

వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన కుష్టువ్యాధి వలన కలిగే వైకల్యం నివారణ పోస్టర్‌ను సోమవారం తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆవిష్కరించారు. కుష్టువ్యాధి నివారణకు వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన కుష్ఠు వ్యాధి వలన కలిగే వైకల్యం నివారణ పోస్టర్‌ను సోమవారం తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆవిష్కరించారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో ఈ నెల 26నుంచి వచ్చే 16వరకు జరుగుతుందని ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు భాగస్వాములై కుష్టు జిల్లాలోని నివారణకు కృషి చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలో 1875 టీమ్‌లు ఏర్పాటు చేశామని, ఒకే టీమ్‌లో ఆశవర్కర్, వాలంటీర్ ఉంటారని ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిసిహెచ్ఎస్ డాక్టర్ దయాకర్, ఫిజియోథెరఫిస్ట్ నరసింహులు, ఐడిసిఎస్ పిడి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సచివాలయ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ పూర్తి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్26, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల విభాగం డైరెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన కార్యదర్శుల ఇతర జిల్లాల, ఆంతర్‌జిల్లాల బదిలీల ప్రక్రియను నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారదర్శకంగా పూర్తి చేశామని కమిషనర్ వికాస్‌మర్మత్ ప్రకటించారు. సోమవారం కార్యాలయంలోని ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో నిర్వహించిన సచివాలయాల కార్యదర్శుల కౌన్సిలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కార్యదర్శులను బదిలీల ధృవీకరణ పత్రాలను కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇతర జిల్లాల పరిధిలోని పురసంఘాలు, నగరపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న వార్డు సచివాలయాల కార్యదర్శుల అన్లైన్ అభ్యర్ధనల మేరకు బదిలీల ప్రక్రియను నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు నిర్ధేశించిన స్టాండర్డ్ అపరేటింగ్ ప్రొసీజర్‌ను తప్పనిసరిగా ఫాలో అయ్యేల పర్యవేక్షించామని తెలిపారు, వార్డు సచివాలయాల సెక్రటరీల నియామకం, ర్యాంకు, మార్కుల ప్రాధాన్యత మేరకు 72మంది వార్డు సచివాలయాల కార్యదర్శుల బదిలీ ప్రక్రియను పూర్తిచేసామని తెలిపారు. బదిలీలో కావాలి, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి, ఆత్మకూరు ,సూళ్లూరుపేట కమిషనర్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు స్పందనలో వెల్లువెత్తిన అర్జీదారులు



**నెల్లూరు క్రైమ్, జూన్ 26, ప్రభాతవార్త** సోమవారం నాడు జరిగిన పోలీసు స్పందన జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదుదారులు క్యూ కట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా ట్రస్టు కోటా పేరుతో పలు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మవద్దని, అలాంటి వారు మాటలు విని ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు. ఆన్‌లైన్ నేరాలు, భార్య భర్తల మధ్య మనస్పర్ధల, వృద్దాప్య సమయంలో ఉన్నటువంటి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే కుటుంబ సభ్యులపైన వచ్చిన వంటి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వారికి న్యాయం చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వారితో జాగ్రత్తగా ఉండాలని, ప్రేమ పేరుతో మోసగించే వారితో ఎటువంటి లావాదేవీలు కానీ, ఫొటోలు వంటి విషయాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మవద్దని జిల్లా ప్రజలకు హితవు పలికారు. సోమవారం నాడు జరిగే పోలీసు స్పందనలో జిల్లా నలుమూలల నుంచి సుమారు 106 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. అనంతరం అందరికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), ఎస్పీ, ఎస్టీసెల్ -2 డీఎస్పీ, ఏఆర్ డీఎస్పీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిన్ను ఓడించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా



**నెల్లూరు సిటీ, జూన్26, ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో నారా లోకేష్ తనపై నెల్లూరు నుంచి పోటీ చేసి గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే ,మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ సవాల్ విసిరారు. టిడిపి నేతల విమర్శలకు స్పందిస్తూ నెల్లూరు రాజన్న భవన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మంగళగిరి పేరును సైతం పలకలేని నారా లోకేష్ తనపై పోటీ చేసి గెలవాలన్నారు. తాత, తండ్రి పేరు చెప్పుకుని తిరిగే నారా లోకేష్ లాగా తనకు రాజకీయ వారసత్వం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులే తనకు అండ అని తెలిపారు. ఒకే వయస్సులో ఉన్న తనకూ లోకేష్‌కు వ్యత్యాసం ఉందన్నారు. తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేశానని తెలిపారు. లోకేష్ ఒక్కసారైనా ఎమ్మెల్యేగా గెలవలేదని ఎద్దేవా చేశారు. లోకేష్ పాదయాత్ర సమయంలో తాను నెల్లూరులోనే ఉంటానని తెలిపారు. తనను దాటుకునే లోకేష్ వెళ్లాలని గుర్తుచేశారు. అధిష్టానం ఆదేశిస్తే ఒక్కడి నుంచైనా పోటీ చేస్తానని సీనియర్ రాజకీయ వేత్తగా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామ్‌నారాయణరెడ్డి ఎంతో తెలివిగా మాట్లాడారన్నారు. లోకేష్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనివ్వనని తేల్చి చెప్పారు.

## జన్మభూమి మీద ఉన్న మమకారంతో సేవాకార్యక్రమాలు




**కావలి జూన్26 ప్రభాతవార్త:** జన్మభూమి మీద ఉన్న మమకారంతో ప్రవాస ఆంధ్రులు సేవాకార్యక్రమాలు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని విశ్వంభర ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ తాళ్లూరి సువర్ణకుమారి తెలిపారు. కావలి పట్టణంలోని శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రవాస ఆంధ్రుల సౌజన్యంతో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాళ్లూరి సువర్ణ కుమారి ముఖ్య అతిధిగా పాల్గొని పేదలకు అన్నదానం చేసి మాట్లాడారు. అమెరికాలో ఉంటున్న శ్యామ్, శాంతి, అరబిందిల సౌజన్యంతో విశ్వంభర చారిటబుల్ ఆవరణంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్నదానంతో పాటు పలు సేవాకార్యక్రమాలను శ్యామ్ మిత్రబృందం సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు పొన్నగంటి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## పాటూరు పంచాయతీలో గ్రామ సభలు లేవు



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచాయతీలో సంవత్సర కాలం నుంచి గ్రామసభలు గానీ, సర్వసభ్య సమావేశాలు గానీ జరిగిన దాఖలాలు లేవని, వార్డు సభ్యులు ప్రసాద్ సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు మెంబర్ల ఇళ్లకు వెళ్లి సంతకాలు చేయించుకుని పనులు చేస్తున్నారే తప్ప ప్రజాస్వామ్య బద్దంగా సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని ఆమె వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న రెండవ విడత నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలని డిప్యూటీ డీఈవో ప్రసన్నలక్ష్మి అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం పాఠశాలలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పేరిట 8 రకాల విద్యాకానుక వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నారని, ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వచ్చియన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, విద్యాకమిటీ చైర్మన్ సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కేంద్రం నిధులతోనే



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త** : 9 సంవత్సరాల భారతీయ జనతాపార్టీ దేశ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం అశాంలపై ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి ఇచ్చిన నిధులపైన కరపత్రాలు తయారు చేసి వాటిని ప్రజలకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కోవూరు నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఇండ్ల వెంకట రాఘవేంద్ర తెలిపారు. కోవూరు పట్టణంలో ప్రధాన షాపుల్లో ప్రధానమంత్రి మోడీ సుపరిపాలన తెలియజేస్తూ కరపత్రాలు, గోడలకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏయే పనులు ఎంత నిధులు రాష్ట్రానికి పంపడం జరిగిందో ఆ కరపత్రాల్లో ముద్రించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి మోడీ సుపరిపాలన నచ్చినవారు 9090902024 అనే నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. 2014 నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రానికి ఇవ్వని విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 55 వేల కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య, ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు పెంచల్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బారావు, జనార్ధన్, సుబ్బారెడ్డి, మల్లికార్జున, పెంచలయ్య, బుజ్జయ్యలు ఉన్నారు.

## కాలువల పూడిక తీసి నిరసన



**కలువాయి జూన్ 26 ప్రభాతవార్త:** కలువాయిలోని ముస్లింపాళెం పాత పోస్టాపీసు ప్రాంతాలలో కాలువలు వ్యర్థాలు నిండి వుండడంతో సోమవారం జనసేన పార్టీనాయకులు కాలువలలో పూడికలు తీస్తు నిరసన తెలిపారు. కలువాయిలోని పలు ప్రాంతాలలో మురికినీరు కాలువలలో చెత్తా చెదారాలు పేరుకొని ఉండడంతో దుర్వాసన వెదజల్లుతు ఆప్రాంత వాసులకు ఇబ్బంది కలుగుతుందని కాలువలలో పూడిక తొలగించాలని పంచాయితీ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండలాధ్యక్షులు మనోహర్,నాయకులు నరేష్ ,రామకిషోర్,ప్రవల్లిక, గణేష్, మదన్,మహేంద్ర,మహభాషా తదితరులు పాల్గోన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ధర్మ ప్రచారం



**కలువాయి జూన్ 26 ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రబల్లి, తెలుగురాయిపురం, కలవపల్లి,కలువాయిలోని ప్రాంతాలలో త్రైత సిద్దాంత భగవద్గీత హిందూ ధర్మ ప్రచారం జ్ఞాన వేదిక ప్రభోద సేవాసమితి పొదలకూరు కమీటి అద్యక్షులు పెంచలనరసయ్య,కృష్ణయ్య, పెంచల స్వామి,సుధాకరాచారి, తదితరల సభ్యుల ఆద్వర్య ంలో త్రైత సిద్దాంత హిందూ ధర్మ ప్రచారం కార్యక్రమాన్ని సోమవారాం నిర్వహించారు. ఈ సంద్భంగా గురుపౌర్ణమికి ఆరాజ్యూడు శ్రీకృష్ణ భగవానుడని వారు తెలిపారు.ప్రస్తుత ఆషాడమా సంలో వస్తున్న గురుపౌర్ణమిని పురస్కరించుకొని త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల వారి దివ్యఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇంటింట తిరిగి గ్రంధాలు పరిచయం చేయడం జరిగిందని అన్నారు.

## అవినీతిరహిత పాలన జనసేనపార్టీతోనే సాధ్యం



**కావలి జూన్26 ప్రభాతవార్త:** అవినీతి రహిత పాలన జనసేనపార్టీతోనే సాధ్యమవుతుందని జనసేనపార్టీ సీనియర్ నేత ఎంవి.సిద్దు తెలిపారు. "జనంలోకి జనసేన" వందవరోజు సందర్భంగా కావలి పట్టణంలోని వడ్డిపాళెం, రైల్వేరోడ్డు తదితర ప్రాంతాలలో సోమవారం జనసైనికులతో ఎంవి.సిద్ధు భారీ ప్రదర్శనతోపాటు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో జనంలోకి జనసేన కార్యక్రమం వందరోజుల నుంచి గడపగడపకు వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్‌కళ్యాణ్ ఆశయాలను తెలియచేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని ఆయన కోరారు. కావలి నియోజకవర్గంలో అవినీతి అరాచకాలకు అడ్డుఆపూ లేకుండా పోతుందని గ్రావెల్ మాఫియా విలయతాండవం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అవినీతిరహిత పాలన జనసేనకే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు,బలిజ సంక్షేమసంఘం అద్యక్షులు జనసేపార్టీ సీనియర్ నేత తోట వెంకట శేషయ్య మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో వైసిపి నాలుగేళ్ల పాలనలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించిన మన్నెమాల సుకుమార్‌రెడ్డి అవినీతి అరాచకాలకు అంతులేకుండా పోయింది. ప్రజలు, ప్రజాసంఘాలు, విపక్షాలు మొరపెట్టుకుంటే ఆనాడు వెనకేసుకొచ్చిన ఎమ్మెల్యే రాత్రికిరాత్రి పార్టీనుంచి సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. వైసిపి అరాచకాలకు, అవినీతికి ప్రజలు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినాయకుడు విజయ్, బోగోలు ప్రధాన కార్యదర్శి చంటి, హరీష్, మొహిద్, తోటసాయి, మనోజ్, విజయ్, ప్రవీణ్, జోషి, మహేష్, చిన్న, సాయిక్రిష్ణ, తదితరులు పాల్గొని మాట్లాడారు. జనంలోకి వెళ్లి జనసేన కరపత్రాలను అందచేసి అవగాహన కల్పించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రత్యేక అధికారుల కేటాయింపు

**చేజర్ల,జూన్26ప్రభాతవార్త:** చేజర్ల మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమనిర్వహణ కోసం ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపిడిఒ కరిముల్లా తెలిపారు. ఒక్కో సచివాలయంలోని 3,4 క్లస్టర్లకు ఒక అధికారిని నియమించినట్లు ఆయన తెలిపారు. జులై 1నుంచి27వ తేదీ వరకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.వాలంటీర్లు , గృహసారధులు, సచివాలయ సిబ్బంది గ్రామాల్లో తిరిగి సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపేలా చూస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను నియమించామన్నారు . ఆదూరుపల్లి సచివాలయానికి పశువైద్యాధికారి ఎం.కృష్ణప్రసాద్, ఎన్‌ఆర్‌ఇజిఎస్ బిఎఫ్‌టి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఇన్‌చార్జ్ ఎఇ పొంగారు హరీష్‌లను నియమించామన్నారు. వీరు ఈనెల 24నుంచి జులై 1వరకు గ్రామంలో పర్యవేక్షిస్తారన్నారు. చిత్తలూరుకు హౌసింగ్ ఎఇ బి.ప్రకాష్, ఇరిగేషన్ ఎఇ యు.సురేష్, వెలుగు సిసి సుమతిలు ఈనెల 27నుంచి జులై 4వ తేదీవరకు పర్యవేక్షిస్తారన్నారు. పాడేరు సచివాలయం పరిధిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై.సుబ్బరత్నమ్మ, చేజర్ల సూపర్‌వైజర్ సి.హెచ్.సురేఖ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వై.కృష్ణ , ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ డి.వెంకటేశ్వర్లు, వెలుగు సిసి జె.భాస్కర్‌లు ఈనెల 27నుంచి జులై 4వరకు వారి పరిధిలో పర్యవేక్షిస్తారన్నారు. యనమదలలో వెలుగు సిసి ఎన్.పుల్లయ్య, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఇసి ఉమాదేవి , టిఎ రవీంద్ర, కోటేశ్వరరావ్‌లు 29నుండి జులై 6వరకు , మదపల్లి సచివాలయం పరిధిలో వ్యవసాయాధికారి వి.శశిధర్ , ఎన్‌ఆర్‌జిఎస్ డిఎఫ్‌టిలు డి.శ్రీహరి, కె.చెన్నయ్య, సి.హెచ్.చంద్రశేఖర్‌లు 29నుంచి జులై 6వరకు , మాముడూరు క్లస్టర్‌కు ఇరిగేషన్ ఎఇ టి.రాజశేఖర్, చేజర్ల పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ , సోమశిల ఎఇ ఎం.నారాయణరాజు, ఆర్‌అండ్‌బి ఎఇ ఎ.శ్రీనివాసులు, హౌసింగ్ వర్క్ఇన్స్‌పెక్టర్ షేక్ నజీర్‌లు జులై 1నుండి8వ తేదీ వరకు , నెర్నూరు సచివాలయానికి వెలుగు ఎపిఎం సి.హెచ్.సుజన, ఎన్‌ఆర్‌ఇజిఎస్‌కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరామక ృష్ణ, పిఆర్ ఎఇ హరీష్‌లు జులై 1నుంచి 8వరకు , ఏటూరుకు ఎంఇఒ-2 దామెనబోయిన చినమస్తానయ్య, పశువైద్యాధికారి ఎం.కృష్ణప్రసాద్ , వెలుగుసిసి సుమతి, బిఎఫ్‌టి చంద్రశేఖర్, హౌసింగ్ ఎఇ ప్రకాష్ , ఇరిగేషన్ ఎఇ సురేష్ , తూర్పుపల్లి సచివాలయానికి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వై.కృష్ణ , పశువైద్యాధికారి రాజేష్, పిఆర్ ఎఇ హరీష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై.సుబ్బరత్నమ్మ , పాతపాడు సచివాలయం పరిధిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సి.హెచ్.సురేఖ, వ్యవసాయాధికారి వి.శశిధర్, టిఎ కోటేశ్వరరావ్, ఎపిఒ వెంకటేశ్వర్లు, కోటితీర్థ సచివాలయానికి ఇరిగేషన్ ఎఇ సురేష్, బిఎఫ్‌టి శ్రీహరి, ఇసి ఉమాదేవి, ఎఇ రాజశేఖర్, పెరుమాళ్ళపాడుకు వెలుగుసిసి భాస్కర్, ఎపిఎం సుజన, హౌసింగ్ వర్క్ఇన్స్‌పెక్టర్ నజీర్, వావిలేరుకు సోమశిల ఎఇ నారాయణరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణ, టిఎ రవీంద్ర, బిఎఫ్‌టి శ్రీహరి , నాగులవెలటూరుకు ఎపిఒ వెంకటేశ్వర్లు, బిఎఫ్‌టి చంద్రశేఖర్, చెన్నయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సురేఖ, సుబ్బరత్నమ్మలు, చేజర్ల సచివాలయానికి పశువైద్యాధికారి రాజేష్, ఎపిఎం సి.హెచ్.సుజన , ఎంఇఒ -2 దామెనబోయిన చినమస్తానయ్య, ఆర్‌అండ్‌బి ఎఇ శ్రీనివాసులు, ఇసి ఉమాదేవి, హౌసింగ్ వర్క్ఇన్స్‌పెక్టర్ నజీర్, పంచాయతీరాజ్ ఎఇ పొంగూరు హరీష్‌లు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లుగా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు.

## మాదకద్రవ్యాల నిరోదక చట్టంపై అవగాహన



**బుచ్చి జూన్ 26 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో ఇనస్పెక్టర్ సూర్యనారాయణ ఎస్ఇబి ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం బుచ్చిరెడ్డిపాళెంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలుగు అనర్దాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్దులు యువత మాదక ద్రవ్యాల నిరోధక చట్టంపట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మాదకద్రవ్యాల వల్ల జీవితాలు నాశనమైపోతాయని హెచ్చరించారు.సెబ్ నేరాల గురించి సమాచారం ఇవ్వడానికి ప్రభుత్వం వారు ఇచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 14500 గురించి తెలియజేయాలన్నారు.ఈ సందర ్భంగా ఆయన విద్యార్దుల చేత మాదక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## జి.వి.ఎస్.ఎం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**ఉలవపాడు,జూన్26,ప్రభాతవార్త:** జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉలవపాడులో అంతర్జా తీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీసుధారాణి అధ్యక్షతన నిర్వహి ంచారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉలవపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని గురించి తెలిపి మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్ధాలను విద్యార్ధులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్ధులు నిరంతరం అప్రమత్తతతో చెడు వ్యసనాలకు దూరంగాఉంటూ మంచి నడవడికతో మెలగాలని తెలిపారు.అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ బాజిరెడ్డి విద్యార్ధుల చేత మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్ధులు పాల్గొన్నారు.

## అవగాహన కల్పించి పనులుచూపించండి



**జలదంకి,జూన్26,ప్రభాతవార్త:** జాతీయ ఉపాదిహామి పదకంపై అవగాహన కల్పించి కూలీలకు పనులు చూపాలని ఆపదక కావలి ఎ.పి.డి గాయత్రీదేవి చెప్పారు. సోమవారం స్తానిక కార్యాలయంలో ఎఫ్.ఎలు,టి.ఎలు,మేట్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగ మాట్లాడుతు కేటాయించిన లక్ష్యాలను తప్పక చేరుకునేందుకు ప్రతివక్కరు కూలీలలో టచ్‌లో వుండాలని అన్నారు.పంచాయతీ వారీగ ఎంతమంది పనులకు వస్తున్నారు,రాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈసమావేశంలో ఎ.పి.ఒ శ్యామల,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలి



**కావలి జూన్26 ప్రభాతవార్త:** డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణానికి యువత నడుంబిగించాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, ఎస్ఐ వెంకట్రావులు పిలుపునిచ్చారు. డ్రగ్స్ డే సందర్భంగా కావలి డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడారు. ప్రాణాంతకమైన డ్రగ్స్ వాడడం అత్యంత ప్రమాదమని తెలిపారు. విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ ఉపయోగిండం నేరమన్నారు. విద్యార్థుల చేత డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ నేరపూరిత సమాజానికి హేతువైన డ్రగ్స్‌ను నిర్మూలించాలన్నారు. డ్రగ్స్ బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టివి రావు, పరిపాలనాధికారి జి.రమేష్ బాబు, అన్నివిభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి కొండపల్లి వెంకట్రావు




**కలిగిరి, జూన్26, ప్రభాతవార్త;** కలిగిరి మండల మాజీ పట్టణ అద్యక్షులు, మాజీ మండల అద్యక్షులు కొండపల్లి వెంకట్రావు మాతృసంస్థ ఐన టిడిపిలోకి చేరారు.గతంలో తెలుగు దేశంపార్టీ లోనదైన ముద్రవేసుకున్న వెంకట్రావు వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపిలో చేరారు. కానీ అక్కడ సరైన గుర్తింపు రాకపోవడంతో కొంతకాలంగా పార్టీలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల టిడిపి పార్టీనాయకులు చర్చల పలితంగా మరలా సొంతపార్టీఐన తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వెంకట్రావును టిఇపి ఉదయగిరి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం రామారావు మాట్లాడుతూ పార్టీలోనుండి వెళ్లిన వారు, పార్టీకి దూరమైనవారు మరాతిరిగి వస్తే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన కొంపల్లి వెంకట్రావు మాట్లాడుతూ టిడిపిలోకి రావడం సొంత ఇంటికి వచ్చిన ఆనందంగా ఉందన్నారు. వెంకగ్రావు వెంటకొండపల్లి వెంకట క్రిష్ణ మరికొందరు పార్టీలో చేశారు.

## విద్యార్థులపై పర్యవేక్షణ అవసరం




**వరికుంటపాడు,జూన్26,ప్రభాతవార్త:** విద్యార్దులపై ఉపాద్యాయులేకాక తల్లి,దండ్రుల పర్యవేక్షణకూడా ఎంతో అవసరమని వరికుం టపాడు గ్రామ సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ అన్నారు.సోమవారం కనియంపాడు గ్రామంలో ఉన్న ప్రాదమిక పాఠశాల నందు విద్యార్దుల తల్లి,దండ్రలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తు క్రమం తప్ప కుండ పిల్లల్ని పాఠశాలకు పంపిం చాలని తల్లి, దండ్రలుకూడా పాఠశాల సమావేశా లలో భాగస్వాములై విద్యార్దులప్రగతిని తెలుసుకో వాలన్నారు. ఉపాద్యా యుడికి ఎంత భాద్యతవుంటుందో అంతే భాద్యత తల్లి,దండ్రులపైకూడా వుంటుందని కాబట్టి ఎప్పటి కప్పుడు విద్యార్ద లస్తితి గతులపై పర్యవేక్షించాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయడు ఖాజా మొహిద్దీన్, ఉపాద్యా యుడు సుధాకర్,తల్లి,దండ్రలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం



**వరికుంటపాడు,జూన్26,ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలను నిర్మూలించి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఎస్.ఐ విజయ్‌శ్రీనివాస్ అన్నారు.సోమవారం స్తానిక జట్.పి ఉన్నతపాఠశాలలో అంతర్‌జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగ విద్యార్దులతో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగ ఎస్.ఐ మాట్లాడుతు మాదకద్రవ్యాలు,మత్తుపానీయాలకు దూరంగ వుంటు మంచి చదువులు చదువుకోవాలని సూసించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్.ఎం జయశ్రీవిద్యార్దినీ విద్యార్దులు, ఉపాద్యాయులు, మహిళాపోలీసులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు అలవాటు పడితే మత్తే ముంచేస్తుంది




**కావలి జూన్26 ప్రభాతవార్త** మత్తుపదార్థాలకు అలవాటు పడితే మత్తే కొంపముంచేస్తుందని అందుచేత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సార్డ్స్ ప్రాజెక్టు మేనేజర్ జె.బెనోమి తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సార్డ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం కావలి ఓవర్‌బ్రిడ్జి సెంటర్‌లో ప్రదర్శనతో కూడిన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టుమేనేజర్ జె.బెనోమి పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ఆడా,మగా తేడా లేకుండా అందరూ మత్తుపదార్థాలకు అలవాటు పడుతున్నారని ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కావలి ఐసిటిసి కౌన్సిలర్ కె.రవీంద్రబాబు మాట్లాడుతూ మత్తుపదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మత్తుపదార్థాలు ఎక్కువగా తీసుకునేవారికి హెచ్ఐవి–ఎయిడ్స్, హెపటైటిస్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుచేత ఈ మత్తుపదార్థాల బారిన పడకుండా యువతీ యువకులు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.పోలీసు సిబ్బంది, సార్డ్స్ సిబ్బంది మానస, హేమలత, ప్రశాంతి, నీరజ, పద్మజ, శివ, రత్న, శ్రీలక్ష్మి, మల్లీశ్వరి, హేమలత ప్రభుత్వ వైద్యశాల కౌన్సిలర్స్ రజని, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ స్వలాభం కోసమే ముద్రగడ లేఖ



**వెంకటాచలం జూన్ 26 ప్రభాతవార్త** రాజకీయ స్వలాభం కోసం ముద్రగడ పద్మనాభం జనసేనపార్టీ అదినేతకు లేఖ రాశారని మంచిదికాదని ఇక నైనా ఇలాంటి లేఖలు వ్రాయటం మానుకోవాలని సర్వేపల్లి ని యోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయదు ఆరోపించారు.సర్వేపల్లి గ్రామంలోని జనసేన పార్టీ కార్యలయంలో సోమవారం విలేకర్ల సమావేశమే ఏర్పాటు చేసి మాట్లడారు.తునిలో 12 లక్షల మంది కాపులు మీకు మద్దతుగా నిలబడితే మీరు,కాపులకు చేసింది ఏమిటిన్ని ప్రశ్నంచారు.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏడాది 2000 వేల కోట్ల రైపాయలు నిదులు కాపు కార్పోరేషన్‌కి కేటాయిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు శ్వేత పత్రం విడుదల చేసింది లేదు.అప్పుడు ఎం దుకు ముఖ్యమంత్రికి లేఖ వ్రాయలేదన్నారు.కాపు రిజర్వేషన్ గురించి ఎక్కడ కూడ ప్రస్తావన జరగలేదన్నారు.వైసిపి నాయకులు మాట్లడితే వేదాంతాలు,మా అదినేత మాట్లడితే బూతులా,మహిళలపై అడబిడ్డలపై అదికార పార్టీ శాసన సభ్యులు కించపరిచే విదంగా మాట్లడి ఇబ్బందులుపడితే ఎందుకు లేఖ వ్రాయలేదన్నారు.ఇకనైనా రాజకీయ మెప్పు కోసం లేఖలు వ్రాయటం మానుకోవాలని సూచించారు.ఈకార్యక్రములో పినిశెట్టి మల్లికార్జున,రహీం, ఖాజా,శ్రీహరి,మాస్తానయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఆర్కె ఉన్నతపాఠశాల ఆకస్మిక తనిఖీ

**వింజమూరు,జూన్26ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ లోని రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో నాడు–నేడు పనులను పరిశీలించారు. తరగతి గదుల శ్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో విద్యాబోధన గురించి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల వింజమూరు మండల సెకండ్ ఎంఇఒగా బాధ్యతలు చేపట్టి పాఠశాలకు వచ్చిన మధుసూధన్‌రెడ్డిని శాలువాలు,పూలమాలతో ప్రధానోపాధ్యాయుడు పోలుబోయిన రమేష్ ,ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.విజయకుమారి , ఎ.సుభాషిణి, సీతామహాలక్ష్మి, షమీలాబేగం, టి.సురేష్ , వ్యాయామ ఉపాధ్యాయుడు వెలుగోటి కృష్ణ, సిఆర్‌పి జలీల్ , ఆసుపత్రి సిబ్బంది సూరా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం భాగస్వాములమవుదాం



**వింజమూరు,జూన్26ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని శ్రీనేతాజీ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఎఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సమాజానికి చెడు చేస్తాయని ,యువత చేడిపోయే ప్రమాదం ఉందన్నారు. గంజాయి, గుట్కాలు, బ్రౌన్ షుగర్, పొగాకు లాంటి మాదకద్రవ్యాల మత్తులో పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ' యువత మేలుకో' అనే నినాదంతో ముందుకెళ్ళి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మత్తు పదార్థాల వలన ఎందరో బలైపోతున్నారని, అందువలన వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నా యన్నారు. మత్తు పదార్థాల వలన అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. యువత పెడదోవ పడకుండా తల్లి ద ండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు సలహాలు, సూచనలు చేయాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలంటే ఏమిటి, వాటివలన కలిగే నష్టం ఏమిటనే చర్చలుజరగాలన్నారు.కరస్పాండెంట్ కె.వి.రత్నం,హోంగార్డుమాధవ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత



**కావలి జూన్ 26 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని శ్రీమేధ జూనియర్ కాలేజ్ కళాశాల కరస్పాండెంట్ జనకిరామ్ తెలిపారు. కావలి పట్టణ బాపూజినగర్‌లోని శ్రీమేధ జూనియర్ కళాశాలలో హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడారు. సయ్యద్ ఘనీబాషా చిన్నకుమారుడు సయ్యద్ నౌషాద్ ఆలీ పుట్టినరోజుని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హ్యాపీ సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ మొక్కలను నాటడంతో సరిపోదని ఆ మొక్కలను చెట్లుగా ఎదిగేలా సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాపీసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సలహాదారు చేవూరు ప్రబయ్య, ఎంవియన్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ అశోక్, అద్యాపకులు బ్రహ్మయ్య, ఫణికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీ దారులకు మజ్జిగ, భోజనం పొట్లాలు పంపిణి ప్రశంసనీయం

**కావలి జూన్ 26 ప్రభాతవార్త** కావలి ఆర్డీఓ కార్యాలయంలో ప్రతి సోమవారం జరు గుతున్న స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అర్జీదారులకు మజ్జిగ, భోజనపొట్లాలు, మంచినీటి సీసాలు ఉచితంగా అందచే యడం ఎంతైనా అభినందనీయమని కావలి ప్రముఖ హోమియోవైద్యులు విశ్రాంత ప్రధానో పాధ్యాయులు డాక్టర్ వింత క్రిష్ణారెడ్డి తెలి పారు. సోమవారం కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, ఆహారపొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణి చేశారు. కావలి ఆర్డీఓ శీనానాయక్ సహకారంతో రెడ్‌క్రాస్ ఈ కార్యక్రమం ప్రతి సోమవారం చేపట్టడం ఎంతో చెప్పుకోదగ్గ విశేషమన్నారు. రెడ్‌క్రాస్ నిత్యయోగసాధన కన్వీనర్ కె.హరినారపరెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటి విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ పి.వెంకట్రావు, రొటేరియన్ నల్లూరి రవికుమార్, సామాజిక కార్యకర్త ఖాజా రహ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన టిడిపి నేతలు



ఉదయగిరి జూన్ 26 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిని నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పట్టణ టిడిపి నేతలు సేలువతో సన్మానించి స్వీట్లు పంచిపెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణకు తమ సహకారం ఎల్లవేళలా అందిస్తామని ఈ సందర్భంగా మండల కన్వీనర్ బయ్యన్న తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొజ్జా నరసింహులు,సయ్యద్ హుసేన్, ఓబుల్‌రెడ్డి,నల్లిపోగు నరసింహులు,టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్

**వింజమూరు,జూన్26ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరం పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాదిపనులను సోమవారం సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి పరిశీలించారు. పంచాయతీ పరిధిలోని బోడిలింగాలపల్లి చెరువు వద్ద చేస్తున్న పనులను పరిశీలించి ఉపాది కూలీలతో మాట్లాడారు. చేసిన పనులకు సకాలంలో కూలీలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కూలీలకు సరైన వేతనం అందేలా ఉపాది హామీ సిబ్బంది పనులు చేయించి అందించాలన్నారు. పనులు చేసే చోట తాగునీరు, ఫస్ట్‌ఎయిడ్‌బాక్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాదిహామీ సిబ్బంది , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సాయి సేవకుల ఆధ్వర్యంలో భిక్షాటన



**బిట్రగుంట,జూన్26,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బోగోలు రాజీవీదిలోని స్వర్గీయ అమరా బచ్చు చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించదుతున్న శ్రీషిరిడిసాయిబాబామందిర ఆధ్వర్యంలో సోమవారం రెండవ రోజుకూడా జులై 3వతేది నిర్వహించనున్న గురుపౌర్ణమి ఉత్సవాలు పురష్కరించుకొని సాయిసేవకులు బిక్షాటన చేపట్టారు.ప్రతిగృహంనుంచి నిత్యావసర వస్తువుల్ని సేకరించి గురుపౌర్ణమినాడు అన్నదాన కార్యక్రమంలో వాటిని వినియోగించనున్నారు.ఈకార్యక్రమానికి భక్తులనుంచి మంచి స్పందన వచ్చింది.

## కొండబిట్రగుంట కోనేటి జీర్ణోద్దరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



**బిట్రగుంట,జూన్26,ప్రభాతవార్త:**బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థాన దిగువున వున్న కోనేటి జీర్నోద్దరణ పనుల్ని యుద్ద ప్రాతిపదికపై పూర్తిచేయాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.కొండబిట్రగుంట జీర్నోద్దరణ పనులను ఆయన సోమవారం గ్రామస్తులు,వై.సి.పి నేతలు,నిర్మాణకార్మికులతో కలసి పరిశీలించారు.ఇప్పటివరకు చేపట్టిన పనులు నాణ్యతాప్రమాణాలు బాగున్నాయని ఇదే తరహాలోత్వరితగతిన నిర్మాణం పూర్తిచేయాలన్నారు.వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలనాటికి కోనేటి పనులు పూర్తై ఆదునీకరించడిన కోనేటిలో తెప్పోత్సవాన్ని నిర్వహించాలని సూసించారు.కొండబిట్రగుంట మహిళల కోరికమేరకు కోనేటినుండి నీటిని తెచ్చుకునేవిదంగ చిన్నమెట్లుకూడా నిర్మించాలన్నారు.ఎంతో ప్రసిద్ది గాంచిన ఈదేవాలయంలో చేపడుతున్న పలు అభివృద్ది కార్యాక్రమాలకు గతంలో విరాళాలు ప్రకటించిన దాతలు ముందుకువస్తే వాటన్నింటిని పూర్తిచేసేందుకు తాము సిద్దంగా వున్నామన్నారు.ఈదేవస్థానాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో రెండవ తిరుపతిగ అబివృద్ది చేయాలన్నదే తనద్యేయమన్నారు.కార్యనిర్వహణాదికారి రాధాకృష్ణ,మండల వై.సి.పి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు,కర్తం సురేందర్‌రెడ్డి,ధర్మకర్తలి మండలి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సర్వే తనిఖీ



**బిట్రగుంట,జూన్26,ప్రభాతవార్త:**బోగోలు మండలం విశ్వనాదరావుపేట మేజర్ పంచాయతీలో సోమవారం జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆకస్మికంగ తనిఖీచేశారు.సచివాలయ సిబ్బం ది,వాలంటీర్లు నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని ఏవిదంగ నమోదుచేస్తున్నారో ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ప్రతి లబ్దిదారుడుకి సంక్షేమఫలాలు అందాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యమని పేర్కొ న్నారు.ఆయన వెంటఎం.పి.డి.ఒ సుబ్బారావు,గ్రామ సర్పంచ్ గండూరి మంజుల,మండల వై.సి.పి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు,ఎం.పి.టి.సి సభ్యుడు ఎ.కె సుందర్‌రాజు,నేతలుగండూరి శ్రీనివాసులు,ఎస్.కె షమివుల్ల తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ప్రజలనుంచి ఓటుహక్కు అడిగే అర్హతలేదు



**బిట్రగుంట,జూన్26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో ఎన్నికల హామీలను నెరవేర్చని మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలవద్దకువెళ్ళి ఓటు అడిగే అర్హతేలేదని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి విమర్శించారు.బోగోలు మండలం విశ్వనాదరావుపేటలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతు తాను సీనయర్ సి.ఎంనని అనుభవం కలవాడినని చెప్పుకొనే చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు మానిపేస్టోలో చేసిన వాగ్దానాలు ఏనాడైన పూర్తిగ ఆమలు చేశాడ అని ప్రశ్నించాడు.ముఖ్యమంత్రిగ జగన్ మోహన్‌రెడ్డి భాద్యతలు చేపట్టినవెంటనే నాలుగేళ్ళలో 98శాతంపైగ ఆమలుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.తమ ప్రభుత్వం సంక్షేమపదకాలు నేరుగ అబ్దిదారులకే అందిస్తుంటే రాష్ట్రంలో 175 అసంబ్లీ సీట్లు ఎందుకు గెలవలేమని ప్రశ్నించారు.ప్రతిపక్షాలు నోరు వుందని అదుపు ఆజ్జలేకుండా మాట్లాడుతు,పచ్చ మీడియాలో ఇష్టంవచ్చినట్లు రాతలు రాస్తుంటే తామెందుకు సమాదానం చెప్పాలని ఎదురు ప్రశ్నవేశారు.త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రజలే తగిన చారిత్రాత్మక తీర్పును ఇవ్వనున్నారన్నారు.మండల వై.సి.పి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడుతు కావలి టి.డి.పి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు రెండు రోజుల్లో తమ్మలపెంటకు రోడ్‌వేస్తుంటే గ్రావెల్‌తో గుంటలు పూడ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు ఎం.పి.టి.సి ఎ.కె సుందర్‌రాజు,పార్టీ నేతలు గండూరు శ్రీనివా సులు ,విశ్వనాదరావుపేట ఉపసర్పంచ్ పెండ్ని వెంకటేశ్వర్లు,షమీవుల్ల,కర్తం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాలికల ఉన్నతపాఠశాలకు ఆర్.టి.సి బస్‌సౌకర్యం

**బిట్రగుంట,జూన్26,ప్రభాతవార్త:**బోగోలు మండలం విశ్వనాదరావుపేట ప్లస్‌టు బాలికల ఉన్నతపాఠశాలకు సోమవారంనుండి కావలి ఆర్.టి.సిడిపోనుండి బస్సు సౌకర్యం కల్పించారు.తమ పాఠశాలకు బస్ సౌకర్యం కల్పించడంపట్ల స్తానిక ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగంగాదర్ కృతగ్నతలు తెలిపారు.తమ పాఠశాలకు చెంచులక్ష్మీ పురం,బోగో లు,తిప్ప, ఉమా మహేశ్వరపురం,తెల్లగుంట,కోవూరుపల్లి గ్రామాలనుండి ఎంతో వ్యయ ప్రయాసలకు కోర్చి పేదవిద్యార్థులు పాఠశాలకు వస్తున్న ఇబ్బందులను వై.సి.పి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు,గ్రామ సర్పంచ్ గండూరు మంజులఎం.పి.టి.సి ఎ.కె సుందర్‌రాజు,నేతలు మేకల శ్రీనివాసులు,గండూరు శ్రీనివాసుల దృష్టికి తీసుకుపోగ వారు ఎం.ఎల్.ఎద్వారా కావలి ఆర్.టి.సి డిపో మేనేజర్‌దృష్టికి తీసుకువెళ్ళి బస్‌సౌకర్యం కల్పించడం ఎంతైనా అభినందనీయమన్నారు.వారందరికి పాఠశాల విద్యాకమిటీ తరఫున,విద్యార్థుల తల్లి,దండ్రుల తరఫున,ఉపాధ్యాయుల తరఫున కృతగ్నతలు తెలిపారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన



**ఉదయగిరి జూన్ 26 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్దులతో సిఐ గిరిబాబు ,ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో సిఐ గిరిబాబు మాట్లాడుతు రోజురోజుకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత ఆకర్షతులౌతున్నారని,ఎక్కడ పట్టణాలలో ఉన్న ఈ సంస్కృతి ఇప్పుడు పల్లెలకు పాకిందని ఆవేదన వ్యక్త పరచారు విద్యార్దులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటు సమాజంలోకి మాదక ద్రవ్యాలు రాకుండా వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీనెంబర్ 14500 కి పోన్ చేస్తే వారి వివరాలు గోప్పంగా ఉంచుతామని మాదక ద్రవ్యాల నిరోదించే కార్యక్రమంలో యువత బాగస్వామ్యం కావాలని ఆయనకోరారు.ఈ సందర్భంగా విద్యార్దుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపల్,లెక్చరర్లు, విద్యార్దులు, విద్యార్దినులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన దొడ్డంరెడ్డి



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** తాడేపల్లి రాష్ట్ర సచివాలయం నందు సోమవారం రాష్ట్ర వ్యవసాయ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సమావేశంలో సభ్యులు డి.నిరంజన్‌బాబురెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి గోపాలకృష్ణ ద్వివేదికి మొక్కను బహూకరించి ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను ఆయనతో చర్చించారు.

## జగనన్న సురక్షను విజయవంతం చేయాలి



**పాటూరు( కోవూరు,) జూన్ 26 ప్రభాతవార్త :** వలంటీర్లు , సచివాలయ ఉద్యోగులు, గృహ సారధులు సమిష్టి కృషితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీలో సోమవారం ఈ పథకంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాలు అందాలన్నదే ఈ జగనన్న సురక్ష యొక్క ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు,ఉన్నారు.

## నూతన సబ్ మెర్సిబుల్ మోటార్ ప్రారంభం



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం నూతన సబ్ మెర్సి బుల్ మోటార్ ప్రారంభం కార్యక్ర మాన్ని ప్రధా నోపాధ్యాయులు నరసింహమూర్తి చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి మా ట్లాడుతూ ప్రధానంగా అధికంగా బాలికలు ఉన్న ఈ పాఠశాలలో మరుగు దొడ్లకు కావాల్సిన నీరు అందించడానికి ఈ సబ్ మెర్సి బుల్ మోటార్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో మరుగు దొ డ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, ఉపాధ్యాయులు గీతామాధురి, శేషకర్ స్వామి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్షతో మెరుగైన సేవలు




**కలువాయి జూన్ 26 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజల జీవన స్థితిగతులపై అవగాహనతో మరింత సేవలు అందించే దిశలో భాగంగా జగనన్న సురక్ష ద్వారా సేవలు అందించడం జరుగుతుందని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పెన్నబద్వేల్ సచివాలయంలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని డ్వామా పీడి డి వెంకట్రావ్,ఎంపిడిఒ నారాయణ,జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డిలు సందర్శించారు.ఈ సందర్భంగా వినియోగదారులకు ఈకార్యక్రమంపై అవగాహన తెలుపుతు అందరు సద్వినియోగ పరుచుకునేలా వారికి అందుబాటులో ఉండి వారికి సేవలు అందించాలని పీడి తెలిపారు. కార్యాలయం సిబ్బందికి సూచనలు సలహాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు,విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయండి



**సీతారామపురం జూన్ 26 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి చింతరెడ్డి పద్మావతి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతు అర్హులైన పేదలందరికి జగనన్న ఇండ్లు అందేలా చూడాలని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రతి కూలీకి వంద రోజులు ఉపాధీ హామి పనులు కల్పించాలని,అదే విధంగా గ్రామాలలో కనీస వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.త్రాగునీరు,విద్యా,వైద్యం, పేదలకు గ్రామస్థాయిలో పూర్తిగా అందాలని అన్నారు. నాడు–నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.రెవిన్యూ శాఖ నుండి సరైన అదికారులు హాజరు కాకపోవడంతో సీతారామపురం బిట్–1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజు రెవిన్యూ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.మండలంలోని వివిదశాఖలలో నెలకొన్న సమస్యలను ఆయన అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు.జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిదులు ప్రజలలోకి సమిష్టగా తీసుకొని వెళ్లాలని అన్నారు. వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మ, ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు, ఎం ఇఒ మస్తాన్‌వలి, వ్యవసాయాధికారి చెన్నారెడ్డి,ఎఇలు తిరుమలయ్య,జగన్నాధం,ఎంపిటిసి సభ్యులు పిసి అల్లూరు రాజు ,వెంకటసుబ్బమ్మ,వెంకటమ్మ, లక్ష్మీకాంతమ్మ, పలువురు సర్పంచ్‌లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ కార్యక్రమంపై విధ్యార్దులకు అవగహన



**కలిగిరి, జూన్26, ప్రభాతవార్త;** మత్తుపదార్దాలవలన యువత చెడు వ్యసనాలకు లోనుకావద్దని కలిగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ యం.డి ఫిరోజ్ తెలిపారు.సోమవారం యాంటీ డ్ర గ్స్‌డేను పురస్కరించుకొని కలిగిరి మోడల్ స్కూల్ అండ్ కలేజీలో వి ధ్యార్దులకు మత్తుపదార్దాలపై కలిగే అనర్దాలపై పోలీసులుఅవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్దులు ఈదశలో చదువుపైనే దృష్టిపెట్టాలన్నారు. చెడు వ్యసనాలవల్ల విధ్యార్దుల బంగారుభవిష్యత్ నాశనమవుతుందని గుర్తించుకోవాలన్నారు. ఈవిషయంలో కళాశాలల్లో అద్యాపకులు, ఇంటివద్ద విద్యార్దుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్దతీసుకోవాలన్నారు. ఇంటర్‌నేషనల్ యాంటీ డ్రగ్స్‌డేని పురస్కరించుకొని మత్తుపదార్దాలు,మారక ద్రవ్యాలకు దూరంగా ఉంటామనివిధ్యా ర్దుల చేత ప్రతిజ్ఞచేయించారు. యస్ఐ సూర్యప్రకాష్‌రెడ్డి కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీను, అద్యా పకులు, పోలీస్‌శిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి మాఫియా ఆగడాలు అడ్డుకోవాలంటూ పిర్యాదు

**ఉదయగిరి జూన్ 26 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో మట్టిమాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయగిరిలోని పెద్ద చెరువు, వెంకటమ్‌పేట చెరువు, వెంకట్రావ్ పల్లి చెరువు, చుట్టుపక్కల వున్న చెరువుల నుండి జెసిబిలను ఉపయోగించి ట్రాక్టర్లతో మట్టిని స్థానిక ఇటుకబట్టీలకు తరలిస్తున్నారని వారు తెలిపారు. ఇరిగేషన్ డిపార్టమెంట్ డిఇకి ఈ విషయం మీద లిఖిత పూర్వక ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఇక మీదట అయినా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## డ్రగ్స్ నిషేధంపై అవగాహన కోసం ఫ్లెక్సీలు

**నెల్లూరు క్రైమ్, జూన్ 26, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ సుభాన్ భాషా అన్నారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నగరంలో డ్రగ్స్ నిషేధంపై అవగాహన పెంచేందుకు ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్‌భాషా ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ సుభాన్‌భాషా మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల అనేక మంది తమ బంగారు భవిష్యత్తును కోల్పోవడంతో పాటు అనేక కుటుంబాలు చిన్నాబిన్నం అవుతున్నాయని, అటువంటి పరిణామాలు కలగకుండా ఉండేందుకు డ్రగ్స్ వాడకుండా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు ఈ డ్రగ్స్ వాడకాలపై జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై ముఖ్య ఉద్దేశం జిల్లా నలుమూలల నుంచి నెల్లూరు నగరానికి నిత్యం అనేక మంది తమ కార్యకలాపాల కోసం వస్తుంటారని, అలా వచ్చే వారిలో కొంత మంది అయినా ఇలాంటి ఫ్లెక్సీలు చూసి డ్రగ్స్ భారిన పడకుండా ఉంటారని తెలిపారు.

## తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ముఖ్య భూమిక ఉపాధ్యాయులపై ఉందని డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసన్నలక్ష్మి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జి ల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలకు ఎక్కువగా పేద విద్యార్థులే వస్తారని, అటువంటి వారిని కా ర్పొరేట్‌కు ధీటుగా విద్యాబుద్ధులు అందించి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత ఉపాధ్యాయులదే అ న్నారు. ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రభుత్వ ఆశయం నెర వేరాలంటే ఉపాధ్యాయులు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు.

**తల్లిదండ్రుల చొరవ..** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల కొరకు జగనన్న గోరుముద్ద పథకం ప్రవేశపెట్టిందని, దీనిని పూర్తిస్థాయిలో విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. పాఠశాలల్లో విద్యాపరమైన సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రులు తీసుకెళ్లాలన్నారు. నూరుశాతం విద్యార్థులు పాఠశాలలో గోరుముద్ద పథకం సద్వినియోగం చేసుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మా గాజు గ్లాసు గుర్తు మా దగ్గరే ఉంది



**కోవూరు, జూన్ 26 ప్రభాతవార్త :** కోనసీమలో వారం రోజుల నుంచి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చేపడుతున్న వారాహి విజయ యాత్రకు వస్తున్న విశేష జనాదరణను చూసి వైసీపీ నాయకులకు మతి భ్రమించి తట్టుకోలేక ఏవేవో మాట్లాడుతున్నారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఎద్దేవా చేశారు.
కోవూరులోని గాంధీ పార్కు సెంటర్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి మతి భ్రమించిందని, జనసేన పార్టీ గుర్తు ఏదో మరిచి పోయారని, మా గాజు గ్లాసు గుర్తు మా దగ్గరే ఉందని, ఈ విషయాన్ని ఇటీవల ఎన్నికల కమిషన్ ధృవీకరిం చిందన్నారు. జనసేన పిల్ల గ్యాంగే ఇటీవల కోవూరు నియోజకవర్గంలోని ఇసుక, గ్రావెల్ మాఫియా అక్ర మాలను బయట పెట్టి వారి అక్రమార్జనకు అడ్డుకట్ట వేసిందన్నారు. దివంగత మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీని వాసులురెడ్డి ఎన్నో మంచి పనులు చేసి రాష్ట్ర వ్యాప్తంగా కీర్తి గడించారని, ఆ పెద్దాయన పరువు తీయడానికే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యే అయినట్టు ఉన్నాడన్నారు. ఈ నాలుగేళ్లలో ప్రసన్నకుమార్‌రెడ్డి చేసింది శూ న్యమని, ఏ ముఖం పెట్టుకుని గడపగడపకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారన్నారు. సొంత సంపాదనకు మించి కోట్ల రూపాయలు కౌలు రైతులకు ఇచ్చిన మా అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కడా.. పేద బిక్కి పండించుకున్న పొలాలను అక్రమంగా స్వాధీనపరుచుకుని గ్రావెల్ రవాణా చేసే మీరెక్కడ అని ప్రశ్నించారు. ముద్రగడను సమర్థిస్తున్న వైసీపీ నాయకులు ఆయన అడిగిన ఐదు శాతం రిజర్వేషన్‌ను ఎందుకు ఇవ్వలేదో వివ రించాలన్నారు. అభివృద్ధి జరగాలన్నా.. అరాచకం పోవాలన్నా.. జనం బాగుపడాలన్నా ఈ సారి వైసీపీకి చరమగీతం పాడాలన్నారు. ఈ సందర్భంగా జనసైనికులు హలో ఏపీ.. బైబై వైసీపీ అంటూ పెద్ద ఎత్తున ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సుధీర్, ఖలీల్, వర్షన్, సుమంత్, హేమచంద్ర, షాజహాన్, రియాజ్, మౌనిషా, తదితరులు ఉన్నారు.

## పెండింగ్ పనులు రెండు నెలల్లో పూర్తి



**నెల్లూరు సిటీ, జూన్26, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నింటిని మరో రెండు నెలల్లో పూర్తి చేస్తామని మాజీమంత్రి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు సిటీ 39,40 డివిజన్‌లకు సంబంధించి మూలపేట, చామండి వారితోట వద్ద కోటి 25లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కా ర్యక్రమాన్ని నిర్వహిస్తు న్న సమయంలో తమ దృష్టికి వచ్చిన తిరిసిపేటలో సిసిరోడ్లు, పాముల మాన్యంలో పూడికతీత తదితర పనుల కోసం శంకుస్థాపన చేశామన్నారు. నగర నియోజకవర్గ పరిధిలో రానున్న రోజుల్లో 10నుంచి 15కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు సమస్యలు పరిష్కరించాల్సి న బాధ్యత తమపై ఉందన్నారు. 85లక్షల రూపాయల నిధు లతో పార్కును నిర్మించామన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులపై స్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ప్రసన్న, వైసిపి నేతలు మల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరుక్మిణి పండురంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**కలువాయి జూన్ 26 ప్రభాతవార్త** మండల కేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీరుక్మిణి పాండు రంగస్వామి దేవస్థానం నందు 23 వ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్స వాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ శ్రమదాన కర్త కృష్ణం హజరత్‌బాబు కోశాధికారి నటకుల కిషోర్, కమీటి ఆర్యవైశ్యసంఘం సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమా లను అర్చకులు నాగభూషణం శర్మ నిర్వహించారు. ఆలయంలో చిన్నారులచే ప్రత్యేకంగా పండరభజన కార్య క్రమాన్ని గురువు పెంచలస్వామి యాదవ్ ఆధ్వర ్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా కామిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి, కామిశెట్టి శ్రీనివాసులు, కామేశ్వరి, బియ్యపు శ్రీనివాసులు, సౌభాగ్యలక్ష్మీ దంపతులు వ్యవహరించారు.

## జూలై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం

**వలేటివారిపాలెం జూన్ 26, ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమ షెడ్యూలను స్థానిక ఎంపీడీవో రఫీక్ అహ్మద్ విడుదల చేశారు. తహసిల్దార్, ఎంపీడీవోలు టీం లీడర్లుగా రెండు మండలంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించనున్నారు. జూలై 1నుంచి 25వరకు మండలంలోని అన్ని సచివాలయాలు సందర్శించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారం చూపనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. జూలై 1న పోలినేనిచెరువు, అయ్యవారిపల్లె, 4న బడేవారిపాలెం, అత్తంటివారిపాలెం, 6న కలవల్ల, నలదలపూరు, 11న చుండి, అంకభూపాలపురం, 13ననూకవరం, 15న పోలినేనిపాలెం, 18న శామీరపాలెం, 20న కొండసముద్రం, 22న వలేటివారిపాలెం, చివరగా 25న పోకూరు గ్రామ సచివాలయాలల్లో పర్యటించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

## అభివృద్ధిపై వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాలు నమ్మవద్దు



**నెల్లూరు కార్పొరేషన్, జూన్26, ప్రభాతవార్త** అభివృద్ధి మొత్తం చేసింది వైసీపీ నేతలు అని కొందరు చేస్తున్న ప్రచారాలు నమ్మవద్దని జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. నెల్లూరు రూరల్ శ్రామికనగర్‌లో స్థానిక ప్రజలు మౌళిక సౌకర్యాలు లేవని ఇబ్బంది పడుతున్నారంటూ కమిషనర్ ఫిర్యాదు చేసిన సందర్భంగా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల సమయం వచ్చింది కాబట్టి శంకుస్థాపనలు ముమ్మరంగా చేశారని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్లో శ్రామికనగర్ లో నివసిస్తున్న స్థానిక జ్రలు గుక్కెడు మంచినీళ్లు దొరకక ప్రజలుప అల్లాడుతున్నారన్నారు. నెలలోపు సమస్యలు పరిష్కరించకపోతే జనసేనపఆర్టీ తరుపున పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, ఖలీల్, బాలాజీ, షాజహాన్, మౌనిష్, వర్ధన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్26, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కమిషనర్ వికాస్‌మర్మత్ అభినందించారు. ఈ నెల 19న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గసభ్యులు కమిషనర్‌ను కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని ఇండోర్ ప్లాంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పి. శ్రీనయ్య, కార్యదర్శి ఇనాయతుల్లా మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యో గులు సిబ్బందిలకు కూడా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో మాజీ అధ్యక్షులు చక్రపాణి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, కన్వీనర్లు కృష్ణకిషోర్, సునీల్‌కుమార్, ట్రెజరర్ వంశీనాధ్‌రెడ్డి, మహిళా ఆర్గనైజర్ విజయ తదితర కార్యవర్గ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించండి



**నెల్లూరు, జూన్26 ప్రభాతవార్త-విద్య** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఓటరు నమోదు కార్యక్రమంలో దొంగ ఓట్ల నమోదును నిలువరించాలని కోరుతూ సోమవారం నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు ఇన్‌చార్జ్ ఆర్డీఓ ప్రేమ్‌కుమార్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు రాష్ట్రంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా చేయటం ద్వారా దొంగ ఓట్లు వచ్చేందుకు అసా ్కరం ఉందన్నారు. ఒకే డోర్ నెంబర్‌తో అనేక వార్డుల్లో అనేక ఓట్లు రావటమే ఇందుకు ప్రత్యేక్ష నిదర్శనమన్నారు. దొంగ ఓట్లు నమోదు కాకుండా అరికట్టి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని ఆయన కోరారు. పాత విధానంలో నూతన ఓటర్ల జాబితాను పరిశీలించి, అనంతరం వారికి ఓటు హక్కు కలి ్పంచాలని డిమాండ్‌చేశారు. సమాజంలో మారు ్ప కోసం ప్రతి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవి ష్యత్‌ను నిర్దేశించనున్నాయని, అందరూ వారి వారి ఓటు హకు ్కను వినియోగించుకుంటేనే ప్రజా ప్రభుత్వం అధికారంలోని వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరీం, అలేక్, మాధవ్, వెంకటేశ్వర్లు, బాలాజీ, సాయి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి



**నెల్లూరు, జూన్26 ప్రభాతవార్త-విద్య** తూర్పురా యల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదినోత్స వం సందర్భంగా సోమవారం ఆయన తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమ ంత్రి ఎమ్మె ల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి జన ్మదినోత్స వ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవు లు అదిరోహించి ప్రజా సేవ చేయ్యాలని ఆయన ఎమ్మె ల్సీని ఆశీర్వదించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి, శాలువా కప్పి ఘనంగా సత ్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీటు కోసమే లోకేష్‌పై విమర్శలు

**నెల్లూరు జూన్ 26, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నగర ఎమ్మెల్యే సీటు జగన్ ఇస్తాడనే ఆలోచనతోనే అనిల్‌కుమార్ యాదవ్ నారా లోకేష్‌పై దిగజారుడు విమర్శలకుపాల్పడుతున్నాడని తెలుగు దేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దుయ్యబట్టారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్‌ను ఈ జిల్లాలో విమర్శంచే వైసీపీ నాయకుడు లేడని, తాను ఒక్కడే లోకేష్‌పై విమర్శలు చేస్తే నగర సీటు జగన్ ఇస్తాడనే ఆలోచనలో అనిల్ ఉన్నాడని అందుకే ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నాడన్నారు. నీతో పోటీ చేసేందుకు లోకేష్ అవసరం లేదని, దమ్ముంటే నువ్వు మంత్రి అయిన తరువాత దోచుకున్న దోపిడీ గురించి, నేను అవినీతికి పాల్పడలేదని శివాలయంలో ప్రమాణం చేసేందుకు ఎన్నోసార్లు రమ్మని పిలిచినా పారిపోయిన నువ్వు ఇప్పుడు లోకేష్ రా నగరంలో పోటీ చేద్దాం నువ్వు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తాను, నేను గెలిస్తే నువ్వు రాజకీయ సన్యాసం చేస్తానాని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీకు దమ్ముంటే నగర సీటు తెచ్చుకుని మాపై గెలువు, నీలాంటి పిల్ల బచ్చాగాళ్ళతో లోకేష్‌కు పోటీయాని హేళన చేశారు. సిటీలో నువ్వు పోటీ చేస్తే 50వేల ఓట్లతో అనిల్ ఓడిపోవడం తధ్యమన్నారు. నీకు ధైర్యం లేదు కాబట్టే అనినీతిపై ప్రమాణం చేద్దామన్నా నా సవాల్‌ని స్వీకరించడం లేదన్నారు. చెన్నైలో ఇళ్ళు, బెంగుళూరులో షాపింగ్‌మాల్స్ ఉన్నాయని, రాజకీయాల నుండి తప్పుకుంటా అంటున్నావని, ఓడిపోయిన మరుక్షణమే మేమే శాశ్వతంగా బయటకి పంపుతామని కోటంరెడ్డి అన్నారు. అనిల్ నిజంగా నువ్వు మగాడివి అయితే రాజమాత ఎవరో బయటపెట్టాలన్నారు. వైసీపీలో అనిల్‌ని పట్టించుకునే దిక్కులేక ఒక పిచ్చిపట్టిన కుక్కలా మొరుగుతున్నాడని ఆయన మండిపడ్డాడు. తనను కారుతో తొక్కించిన అనిల్‌ను రోడ్డు రోలర్‌తో తొక్కించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించాడు. లోకేష్, బీదలను విమర్శించే అంత మోగాడివా అనిల్ అని కోటంరెడ్డి అన్నాడు. నువ్వు చేతకాని దద్దమ్మ కాబట్టే నగరాన్ని అభివృద్ధి చేయలేకపోవాని, దోపిడీకి మాత్రం బాగా అలవాటు పడ్డావని తీవ్రస్థాయిలో విమర్శించాడు. లోకేష్‌పై ఇకపై అవాకులు చవాకులు పేలితే నీ అంతు చూస్తానని శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల. మధు, పిట్టి. సత్యనాగేశ్వరరావు, కప్పిర. శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు. బాలాజీ, ప్రశాంత్, జహీర్, అజయ్, మొయినుద్దీన్, మహేంద్రరెడ్డి, ఆకుల. హనుమంతురావు, వినుకుల. సుధాకర్, పసుపులేటి. మల్లిఖార్జున, కె. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తూనికల కొలతల అధికారుల దాడులు రు.45వేలు ఫైన్



**కలిగిరి, జూన్26, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరిలో సోమవారం తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించి బిల్లులు సక్రమంగా లేని షాపులపై రు. 45వేల రూపాయల ఫైన్ వేయడం జరిగింది. కావలి డివిజనల్ తూనికల కొలతల అధికారులు సోమవారం మండల కేంద్రమైన కలిగిరిలోవివిధషాపులను తనిఖీలు నిర్వహించారు. అనంతరం కొన్ని షాపుల్లో బిల్లులు సరిగా లేనందున అలాంటి షాపులకు అపరాదరుసుం వేయడం జరిగిందనికావలి తూనికల కొలతల అధికారి మహమ్మద్ కరిముల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పభాతవార్తతో మాట్లాడుతూ కలిగిరిలో మొత్తం 8షాపులు తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 6షాపుల్లో బిల్లులు సరిగాలేని షాపులు గుర్తించి రు. 45వేలు ఫైన్ వూయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తూనికల కొలతల శిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులు, అభిమానుల నడుమ తొలి సంవత్సరం వేడుకలు



**మర్రిపాడు, జూన్26ప్రభాతవార్త:** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శాసనసభ్యునిగా గెలిచి సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా వైఎస్‌ఆర్‌సిపి నాయకులు , ప్రజా ప్రతినిధులు, అభిమానుల నడుమ అట్టహాసంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేపాటి రాజగోపాల్‌రెడ్డిలచే నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలసి భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మంత్రి తమ సోదరుడు మేకపాటి గౌతంరెడ్డి హఠాన్మరణం అనంతరం తాను ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించేందుకు వచ్చిన సమయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన ప్రోత్సాహం, మద్దతు మరచిపోలేనిదన్నారు. అందరి సహకారంతో గత సంవత్సరం ఇదే రోజు 82,888ఓట్లు భారీ మెజార్టీతో విజయం సాధించామన్నారు. గడిచిన ఏడాది కాలంలో అందరి మద్ధతు, ప్రోత్సాహంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, ముఖ్యంగా గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం ద్వారా 50వేలకు పైగా ఇళ్లను సందర్శించి ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాల ను వివరించడం, అవసరమైన అభివృద్ధి పనులు తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసి ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా తమ సోదరుడు ఆశయ సాధనలో భాగంగా బస్టాండ్ నిర్మాణం ప్రారంభించి పూర్తిచేశామన్నారు. ఎడిఎఫ్ ద్వారా పలు అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మద్ధతు పార్టీ పెద్దల ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరిన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర ్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, జెఇఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ జి. శ్రీనివాసులునాయుడు, ఆత్మకూరు రూరల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, ఆత్మకూరు సొసైటీ చైర్మెన్ ఎన్. ప్రతాప్‌రెడ్డి, వైసిఇప పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మెన్ మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ జగన్ పాలన



**గోనుపల్లి(రాపూరు), జూన్26ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నట్లువెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, తిరుపతి జిల్లా వైసిపి పార్టీ ఆధ్యక్షుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గోనుపల్లి సచివాలయం పరిధిలోనిపెంచలకోన, గోనుపల్లి గ్రామాలలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన ఆయా గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భాద్యతలు స్వీకరించి నప్పటి నుండి ఇప్పటి వరకు ఆ కుటుంబానికి ఎంత మేర లబ్ధీ చేకూరింది అన్న విషయాలను కరపత్రలు అందించివివరించారు. ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరలా ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించే దిశలో అర్హులైన వారికి పథకాలు అందకుండవుంటేవారిని గుర్తించి వారికి లబ్ధీ చేకూర్చేందుకు జగనన్న సురక్ష అనే పథకాన్ని జగన్‌మోహన్ రెడ్డి నూతనంగా ప్రవేశ పట్టారన్నారు. దిని ద్వారా 11 రకాల సేవలు వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది గృహ సందర్శన నిర్వహించి ఉచితంగా అందుకుసంబందించిన ధృవికరణ పత్రాలను ఆందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలుచిగురుపాటి ప్రసన్న, మండలాధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న, గ్రామ సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, పెంచలకోనదేవస్థానం చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, వైసిపి మండల నాయకులు నల్లవడ్లవెంకటరమణా రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, నెల్లూరు శివకుమార్ రెడ్డి, పలువురుగ్రామ సర్పంచ్‌లు, యంపీటీసిలు, వైసిపి నాయకులు, పలువురు మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కందుకూరులో టిడిపి ఆధ్వర్యంలో బస్సుయాత్ర ప్రారంభం



**కందుకూరు, జూన్26, ప్రభాతవార్త** భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన చైతన్య రథయాత్ర సోమవారం ఉదయం ప్రారంభమైంది. ముందుగా కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న నేతలకు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు. స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినఅనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. కొండపి శాసనసభ్యులు డిబివి స్వామి, పార్టీ కార్యని



ర్వహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, కావలి ని యోజకవర్గ ఇంచార్జి మాలెపాటి సుబ్బానాయుడు, ఉదయగిరి శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, నెల్లూరు జడ్పీ మాజీచైర్మన్ పెంచలబాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమ తదితరులు హాజరైయ్యారు. అనంతరం ఉప్పుచెరువు వద్ద నిర్మించిన జి+3 గృహాల వద్ద సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని జ్యోతిరావుపూలే, టంగుటూరి ప్రకాశం పంతులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బస్సుయాత్ర వలేటివారిపాలెం మండలం వైపు బయలుదేరింది. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, పార్లమెంట్, జిల్లా, నియోజకవర్గ కమిటి నాయకులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా నిలిచిన రాళ్లపాడు రిజర్వాయర్ కాలువలు



**కందుకూరు, జూన్26, ప్రభాతవార్త** వేల ఎకరాలకు నీరు అందించే రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమకాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపో యాయి. వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించు కోకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేస్తున్న పార్టీ నేతలు, సోమవారం సాయంత్రం రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమ కాలువ దగ్గర సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి రంగం పట్ల, రైతుల పట్ల జగన్మోహన్‌రెడ్డికి ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కొవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, నెల్లూరుజడ్పీ మాజీచైర్మన్ పెంచలబాబుయాదవ్, నియోజకవర్గ పరిశీలకులు కుసుమకుమారి, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.